

అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట రూరల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న హెల్పర్ పోస్టుల భర్తీకి అర్హులైన వారు దరఖాస్తులు జూన్ 9వ తేదీలోగా చేసుకోవాలని రూరల్ సిడిపిఒ బి.దేవి రత్నపద్మావతి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూరంగి పగడాల పేటలో (బిసి-ఇ), సామర్లకోట మండలం మాధవ పట్నంలోని స్కూల్ ఏరియాలో (బిసి-డి), జి కొత్తూరు ఒసి కాలనీలో (ఓసీ జనరల్), వికె రాయపురం కొత్తూరు ఏరియాలో (ఒసి జనరల్), వెట్లపాలెం గాంధీనగర్‌లో (బిసి-డి), వెట్లపాలెం రఖక పేటలో (ఒసి జనరల్), నవర కొత్తకాలనీలో (బిసి-ఎ), పెద్దాపురం పాశిలిపేటలో (ఎస్సి) కేటగిరిలో హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. టెన్త్ పాస్సై, స్థానిక వివాహిత మహిళలు, 21 ఏళ్ల వయసు నిండిన వారు జూన్ 9వ తేదీ లోగా దరఖాస్తులు అందజేయాలన్నారు. వివరాలకు రూరల్ ప్రాజెక్ట్ పనివేళల్లో సంప్రదించాలన్నారు.



జెఎన్‌టియుకె ముఖద్వారం

నేడు జెఎన్‌టియుకె స్నాతకోత్సవం

- ప్రతిభావంతులకు పట్టాలు
- 66 మందికి బంగారు పతకాలు
- 144పిహెచ్ డిలు
- హాజరు కానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

సాంకేతిక విద్యారంగంలో ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఆవిష్కరణలకు సృష్టిస్తున్న కాకినాడలోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఈ నెల 31న బుధవారం స్నాతకోత్సవ వేడుక జరుపుకుంటుంది. వర్సిటీ ఆవరణలో ఉన్న అలుమిని ఆడిటోరియం వేదికగా జరగనున్న ఈ ఉత్సవానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు వర్సిటీ అధికారులు తెలిపారు. ఈ సంబరాలకు వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖులు, ప్రొఫెసర్లు, శాస్త్ర వేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు.

జెఎన్‌టియుకె ఎంతో మంది సాంకేతిక ఓనమాలు దిద్దుకున్నారు. టెక్నాలజీ సాయంతో వేలాది నిపుణులుగా ఎదిగారు. కష్టపడి చదివిన ప్రతిభాశీలురికి అపురూప విజయాలు అందించిన విద్యాపీఠం గల వర్సిటీగా జెఎన్‌టియుకె పేరు ప్రఖ్యాతలు సంపాదించింది. ఈ నేపథ్యంలో జేఎన్టీయూకే స్నాతకోత్సవాన్ని అంగరంగ వైభవంగా తీర్చిదిద్దేందుకు వర్సిటీ అధికారులు ఏర్పాట్లు చేశారు. స్నాతకోత్సవం సందర్భంగా సమాజంలో పేరొందిన వ్యక్తులు, సామాజిక సేవలో గుర్తింపు పొందిన వ్యక్తులకు ఇచ్చే గౌరవ డాక్టరేట్ ఈ సారి ప్రముఖ వ్యాపారవేత్త, గ్రీన్ కో గ్రూప్స్ వ్యవస్థాపకుడు, సిఇఒ చలమల శెట్టి అనిల్‌కు ఇవ్వనున్నారు.

● 144 మందికి డాక్టరేట్లు ప్రధానం

పరిశోధన పత్రాలు సమర్పించిన 144 మందికి ఈ స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనున్నారు. అలాగే 66 మందికి స్వర్ణ పతకాలను అంద జేయనున్నారు. 9వ స్నాతకోత్సవంలో 2020-21, 2021-22 సంవత్సరాలకు సంబంధించిన ఒకేసారి పట్టాలు పంపిణీ చేస్తారు. బీటెక్ విభాగంలో 1,07,595, బీఫార్మ్ విభాగంలో 124, బి-ఫార్మసీ విభాగంలో 3,835, ఎంటెక్-3,535, ఎంబిఎ-3, 348, ఎం సిఎ-989, ఎంఫార్మసీ-645, బీబీఎ-33, ఫార్మా-డి-468, బిఆర్క్-124, ఎంఎస్‌టీ-2 పట్టాలు పొంద నున్నారు.

● 1946 లో కళాశాలగా ఏర్పడి

1946లో కళాశాలగా ఏర్పడి, 2008లో యూనివర్సిటీగా రూపాంతరం చెందింది. ఇంజనీరింగ్‌కు ప్రాముఖ్యం పెరగడంతో ప్రభుత్వ ఇంజనీరింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో జెఎన్‌టియు కాకినాడ నెలకొల్పారు. ఇందులో ఇప్పటివరకు ఎందరో ప్రముఖులు విద్యనభ్యసించారు. ఢిల్లీ మెట్రో రైలు రూపకర్త ఎండి ఈ.శ్రీధరన్ నుంచి ఎపిఎస్ఎస్‌సి ఛైర్మన్ ఉదయభాస్కర్, శివసాగర్‌రావు, భాస్కరుడు, జి.ప్రసాదరావు, వరప్రసాదరెడ్డి, ఐఎఎస్‌లు రవిచంద్ర, శ్యామలరావు, శ్రీకాంత్, సీఎస్ ప్రసాదరావు, ప్రస్తుత మంత్రి ఆదిమూలపు సురేష్ వరకు ఎంతోమంది ప్రముఖులు ఈ కళాశాలలో విద్యనభ్యసించినవారే.

● తొలి విసి కీ.శే. అల్లం అప్పారావు

వర్సిటీ తొలి ఉపకులపతిగా కీ.శే. ల్లం అప్పారావు నియమితులయ్యారు. యన వారం రోజుల క్రితమే అమెరికాలో మరణించారు. 2011 లో నవంబరు 6న వర్సిటీ తొలి స్నాతకోత్సవం ఆయన ఆధ్వర్యంలోనే జరిగింది. పద్మవిభూషణ్ డాక్టర్ సిఆర్ రావుకు గౌరవ డాక్టరేట్ అందజేశారు. తర్వాత వీసీగా వచ్చిన జి.తులసీ రాందాస్ ఆధ్వర్యంలో మూడు స్నాతకోత్సవాలు నిర్వహించారు. రెండో స్నాతకోత్సవాన్ని 2012 ఏప్రిల్ 9న నిర్వహించగా ఢిల్లీ మెట్రో రైలు రూపకర్త ఎండి ఇ.శ్రీధరన్‌కు గౌరవ డాక్టరేట్ అందజేశారు. మూడో స్నాతకోత్సవాన్ని కూడా జి.తులసీరాందాస్ వీసిగా ఉన్నప్పుడు 2013 జూన్ 6 న ఘనంగా నిర్వహించారు. షార్ డైరెక్టర్ డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. నాలుగో స్నాతకోత్సవాన్ని 2014 మే 24న నిర్వహించగా పద్మభూషణ్ డాక్టర్ ఆర్ఏ మషేల్కర్‌కు గౌరవ డాక్టరేట్ అందజేశారు. స్నాతకోత్సవానికి ఎందరో ప్రముఖులను రప్పించారు. అలాగే వీసీ విఎస్ఎస్ కుమార్ ఆధ్వర్యంలో రెండుసార్లు స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. ఐదో స్నాతకోత్సవాన్ని నవంబరు 21, 2015 న నిర్వహించగా కేంద్ర రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారుడు డాక్టర్ జి.సతీష్‌రెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. 6వ స్నాతకోత్సవాన్ని జనవరి 23, 2018 న నిర్వహించారు. పద్మశ్రీ బీవీఆర్ మోహన్‌రెడ్డికి గౌరవ డాక్టరేట్ అందజేశారు. 2019 ఆగస్టు 17న 7వ స్నాతకోత్సవాన్ని అప్పటి గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 8వ స్నాతకోత్సవం గతేడాది మార్చి 9న వర్చువల్ విధానంలో నిర్వహించారు.

● ఏర్పాట్లుపూర్తి : విసి ప్రసాదరాజు

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ 9వ స్నాత కోత్సవం బుధవారం జెఎన్‌టియుకె ప్రాంగణంలో జరగనుందని, దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్టు వైస్ చాన్సలర్ డాక్టర్ జీవిఆర్ ప్రసాదరాజు వెల్లడించారు. మంగళవారం సెనేట్ హాలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్సిటీ కులపతి, రాష్ట్ర గవర్నర్ ఎస్.జస్టిస్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారన్నారు. శాంతా బయోటెక్నిక్ మాజీ ఎండీ డాక్టర్ కెఐ.వరప్రసాద్ రెడ్డి స్నాతకోత్సవ ఉపన్యాసం ఇస్తారన్నారు. ముఖ్య అతిథి చేతులమీదుగా గ్రీన్ కో గ్రూప్స్ సిఇఒ చలమలశెట్టి అనిల్‌కు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేస్తామన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు స్నాతకోత్సవం జరుగుతుందన్నారు. అలాగే పైలాన్ ఆవిష్కరణ ఉంటుందన్నారు. 8వ స్నాతకోత్సవం గత ఏడాది మార్చి 9 న నిర్వహించామన్నారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో బాటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, శాంతా బయోటెక్ అధినేత డా.కె.ఐ.వరప్రసాద్ రెడ్డి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రరెడ్డి పాల్గొంటారన్నారు. సమావేశంలో రెక్టార్ కె.వి.రమణ, రిజిస్ట్రార్ ఎల్.సుమలత, పిఆర్వో సిహెచ్. సాయిబాబు పాల్గొన్నారు. గవర్నర్ కాకినాడ జిల్లాకు తొలిసారిగా వస్తుండడంతో పోలీ సులు భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎక్కడా వర్సిటీ ఆవరణలో ఇప్పటికే అన్ని తనిఖీలు పూర్తి చేశారు. గవర్నర్‌కు స్వాగతం పలికేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.


విలేకరులతో మాట్లాడుతున్న విసి ప్రసాదరాజు


ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సుబ్బారావు

కదం తొక్కిన వ్యవసాయ కార్మికులు

మోడీ విధానాలతో ఉపాధి చట్టానికి తూట్లు

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఉపాధి నిర్వీర్యానికి నిరసనగా వ్యవసాయ కార్మికులు కదం తొక్కారు. కాకినాడలో ధర్నా చౌక్ వద్ద ధర్నాకు దిగారు. ఉపాధి చట్టానికి బడ్జెట్లో నిధులు పెంచాలని, పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని, ప్రతి ఒక్కరికీ 100 రోజులు పని కల్పించాలని, సగటు వేతనం రూ.600 చేయాలని, రెండు పూటల పనిని రద్దు చేయాలని నినదించారు. అనంతరం ఉపాధి పీడీ అడపా వెంకటలక్ష్మికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మికు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నారన్నారు. ఈ చట్టానికి రూ.2 లక్షల కోట్లు నిధులను కేటాయించాలని కోరుతుంటే రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఇది చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమేనన్నారు. 100 రోజులు పని దినాలు అని చెబుతున్నా క్షేత్రస్థాయిలో 40 నుంచి 50 రోజులు కూడా పని ఇవ్వట్లేదన్నారు. సగటు కూలీ రూ.200 కూడా రావట్లేదన్నారు. పనులు లేక వలసలు పోతున్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే 200 రోజులు పనులు కల్పించాలని, రూ.600 కనీస కూలి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో సౌకర్యాలను పూర్తిగా రద్దు చేయడం దారుణమన్నారు. సమ్మర్ అలవెన్స్ కూడా ఇవ్వకుండా కూలీలను కేంద్రం మోసం చేస్తుందన్నారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలు చనిపోతే ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి చట్టాన్ని రక్షించుకునేందుకు పోరాటాలు ఉధతం చేయాలన్నారు. ఉపాధి చట్టంపైన రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 20 రోజులు పాటు అన్ని గ్రామాల్లో పర్యటించగా అనేక సమస్యలను కూలీలు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుమలశెట్టి నాగేశ్వరరావు మద్దతు తెలిపారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.సింహాచలం, కె.వెంకటలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు కె.రాఘవ, అదృష్టదీపుడు, జిల్లా కమిటీ సభ్యులు పి.కృష్ణ, తణుకు రాజు, తణుకు రాంబాబు, హేమలత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

సంతృప్తి చెందేలా జెకెసి అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడ

పరిపాలనా సంస్కరణల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్నకు చెబుదాం (జెకెసి) కార్యక్రమానికి వస్తున్న అర్జీల పరిష్కారంలో నాణ్యత, అర్జీదారుల సంతృప్తి అత్యంత ప్రధానమని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది కలెక్టర్ కృతికా శుక్లా, జెసి ఎస్.ఇలాక్కియా, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.రమేష్ కుమార్, జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్‌తో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, గృహ నిర్మాణం, సర్వే, వ్యవసాయ శాఖలకు సంబంధించి వస్తున్న అర్జీలు, వాటి పరిష్కారంపై ఆయా విభాగాల అధికారులతో చర్చించారు. సమావేశంలో జడ్‌పి సిఇఒ ఎన్‌వివి సత్యనారాయణ, ఇన్‌ఛార్జ్ డిఆర్‌ఒ కె.శ్రీరమణి, ఎడిసి సీహెచ్ నాగనరసింహం, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, వ్యవసాయ అధికారి ఎన్.విజయ్ కుమార్, డిపిఒ ఆర్.విక్టర్ పాల్గొన్నారు.

జిల్లాలో పర్యటన

కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామం హౌసింగ్ లేఅవుట్ ను ద్వివేది పరిశీలించారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకం కింద నిర్మించుకున్న పాము రజిని కుమారి అనే లబ్ధిదారు నూతన గృహాన్ని ఆయన కలెక్టరు కృతికా శుక్లా ఇతర స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నేమాంలో నిర్మించిన 20వేల సామర్థ్యం కలిగిన సురక్షిత మంచినీటి ట్యాంకును గోపాలకృష్ణ ద్వివేది.. కలెక్టరు కృతికా శుక్లా, స్థానిక ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. **యూ.కొత్తపల్లి** మండలం కొమరగిరి హౌసింగ్ లేఔట్ లో జరుగుతున్న గహ నిర్మాణ పనులనులను కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్.మహేష్ కుమార్, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. కాకినాడ గ్రామీణ మండలం, నేమాం గ్రామంలో హౌసింగ్ కాలనీని స్థానిక శాసనసభ్యులు కురసాల కన్నబాబుతో కలిసి పరిశీలించారు. **పెద్దాపురం** క్రిస్టియన్ పేటలోని సరోజినీ నాయుడు మున్సిపల్ పాఠశాలలో చేపట్టిన నాడు - నేడు పనులను ద్వివేది పరిశీలించారు. ఆర్ ఓ ప్లాంట్, ఎలక్ట్రిఫికేషన్, ఇతర అభివద్ధి పనులను పరిశీలించి, తల్లిదండ్రుల కమిటీ సభ్యులతో మాట్లా డారు. మండల పరిధిలోని జి.రాగంపేటలో చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాన్ని సంద ర్శించారు. దీనిపైపై జడ్‌పి సిఇఒ ఎన్ వి వి సత్యనారాయణ ఆయనకు వివరించారు. కార్యక్రమంలో డిఎల్‌డిఒ కె.ఎన్‌వి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, **కరప** రైతు భరోసా కేంద్రంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలులో గోపాలకృష్ణ దివ్వేది పరిశీలించారు. కరప ఎడిఎ బాబురావు తహశీల్దార్ పి. శ్రీనివాసరావు ఎంపిడిఒ కె.స్వప్న, ఎఒ రాజేష్, ఆర్‌ఐ మాచరావు పాల్గొన్నారు.


సంపూర్ణ సురక్ష కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిఎంహెచ్‌ఒ రమేష్

సంపూర్ణ సురక్షా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన సంపూర్ణ సురక్షా కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఆర్.రమేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రంలో సుఖరోగాలు, హెచ్ఐవిలకు సంబంధించి సేవలు, కేంద్రా నికి వచ్చిన వారికి కౌన్సిలింగ్ ఇవ్వటం, నిరంతర పర్యవేక్షణ, ఆరోగ్య పరీక్షలు, హెచ్ఐవి బారిన పడకుండా సలహాలు, సూచనలు ద్వారా సేవలందిస్తారన్నారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా డాక్టర్ విష్ణు వర్ధని, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ బుజ్జి బాబు, ఐసిటిసి కౌన్సి లర్ బి.శ్రీనివాస్, సుప్రియ, డాక్టర్లు విజయ శేఖర్, సతీష్ చంద్రారెడ్డి, ఎ.శ్రీనివాస్, ఎన్.నిహారిక, రత్నమణి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగర పరిధిలో పెరుగుతున్న ట్రాఫిక్ క్రమ బద్ధీకరించేందుకు ప్రత్యేక నియం త్రణ చర్యలు కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. మంగళ వారం ట్రాఫిక్ పోలీసు అధికారి కష్ణ చైతన్యతో కలిసి, పలు ప్రాంతాల్లోని పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక కార్యచరణ రూపొందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్పవరం నుంచి జగన్నాధపురం వరకు పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని, పార్కింగ్ విషయంలో ప్రణా ళికతో చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

కార్మిక హక్కుల రక్షణకు ఉద్యమాలు..

- ఘనంగా సిఐటియు 54 వ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

కార్మిక హక్కుల రక్షణ కోసం మరిన్ని ఉద్యోమాలు చేపట్టాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 54 వ ఆవిర్భావ దినోత్సవం కాకినాడ జిల్లా సిఐటియు కార్యాలయమైన పి.లక్ష్మీదాస్ భవన్ వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బి.టి. రణదివె చిత్రపటానికి దువ్వ శేషబాబ్జీ, కె. సత్తిరాజులు, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పి.రామ్మూర్తి చిత్రపటానికి చెక్కల రాజ్‌కుమార్, దుంపల ప్రసాద్‌లు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు పర్స సత్యనారాయణ చిత్రపటానికి చంద్రమళ్ళ పద్మ, చామంతిలు, ప్రధాన కార్యదర్శి నండూరి ప్రసాదరావు చిత్రపటానికి మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణలు, జిల్లా కార్మికోద్యమ నిర్మాత జి.ఎస్. బాలాజీదాస్ చిత్రపటానికి పాలిక రాజేం ద్ర ప్రసాద్, రమేష్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బేబిరాణి, శేషబాబ్జి, సత్తిరాజు, ప్రసాద్‌లు మాట్లాడుతూ 1970లో ఐక్యత పోరాటం నినాదంతో, సోషలిస్టు సమాజ నిర్మాణ ఆశయంతో సిఐటియు ఆవిర్భవించిందన్నారు. దేశంలో పాలకులు ఎవరైనా కార్మికుల హక్కులు కాలరాస్తున్నారని, ఐక్య ఉద్య మాలు నడపడంలో సిఐటియు తనవంతు పాత్ర పోషించిందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. కార్మికులను విభజించే మతోన్మాద శక్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. బిజెపి మోడీ బారినుండి దేశాన్ని రక్షించు కుందాం అని పిలుపు ఇచ్చారు. రెజలర్ల ఉద్యమానికి సంఘీభావం తెలుపుతూ జూన్ ఒకటో తేదీన జరిగే ఆందోళనలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు భారతి, విజయ్‌కుమార్, శివ, ఏడుకొండలు, రాయుడు, వెంకటేష్, అప్పారావు, సూర్యారావు, వసంత్, రామలక్ష్మి, మీన, రమాదేవి, సత్య, రత్నకుమారి పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** కొవ్వాడ గ్రామపంచాయతీ వద్ద కొప్పిశెట్టి సత్తిబాబు అధ్యక్షతన పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ నాయ కులు నూకరాజు ప్రసాదు సిఐటియు జెండా ఆవిష్కరించారు. మల్లయ్య, రాజు, లక్ష్మి, శ్రీను పాల్గొన్నారు. **పెద్దాపురం** యాసలపు సూర్యారావు భవనం సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐ టియు మండల కార్యదర్శి డి క్రాంతి కుమార్,ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ, పాండవగిరి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వడ్డి సత్యనారాయణ, కరణం అప్పారావు, మరిడమ్మ తల్లి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తైనాల శ్రీను,గడపా వీరబాబు, ప్రజానాట్యమండలి నాయకులు దారపు రెడ్డి కృష్ణ, రొంగల వీర్రాజు,దారపు రెడ్డి సత్యనారాయణ, మహాపాతిన రాంబాబు పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** సిఐటియు మండల కార్యాలయం వద్ద సిఐటియు మండల అధ్యక్షులు బాలం శ్రీనివాస్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు విశిష్టత " అనే అంశం పై సదస్సు నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో ఏర్పడిన సిఐటియు కార్మిక రాజ్య స్థాపన సోషలిజం లక్ష్యంగా పని చేస్తుంద న్నారు. సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి నరవ సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు కరణం ప్రసాదరావు, చల్లా మహేష్, అంగన్‌వాడీఅర్బన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.అమలావతి, టి.నాగమణి, కె.వర లక్ష్మి, బాలం లక్ష్మి, వాణి, రూరల్ నాయకులు జి.మహాలక్ష్మి, ఎస్‌కె. ఫాతిమా, హమాలీస్ యూనియన్ కార్యదర్శి వి అప్పలరాజు, ఎ.సోమేశ్ పాల్గొన్నారు. **కరప** భవన నిర్మాణ కార్మికుల భవనం, సిఐటియు కార్యాలయం వద్ద మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ప్రధాన కార్యదర్శి పి వీరవేణి అధ్యక్షులు కె సురేష్ , 104 ఉద్యోగులు కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం త్రిమూర్తులు, ఎస్ వరలక్ష్మి, జి.నారాయణమ్మ, పి. దామోదర్ లక్ష్మి, కె.సత్య, వై.అనంతలక్ష్మి, కమల, బి.రాంప్రసాద్ పాల్గొన్నారు. ఫోటోజి **కోటనందూరు** తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌కె పద్మ ఆధ్వర్యంల కార్యకర్తలు ఆశ, ఇతర కార్మికులలతో కలిసి పతాకాన్ని ఆవిష్కరించారు. రామ లక్ష్మి, సత్యవతి, లక్ష్మీ, కమలారాణి, నాగరత్నం పాల్గొన్నారు.


సిఐటియు పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బేబిరాణి, శేషబాబ్జి, రాజ్‌కుమార్



మాజీ నాయకులకు నివాళులర్పిస్తున్న నాయకులు


పెద్దాపురంలో జెండా ఆవిష్కరణ


కొవ్వాడలో సిఐటియు జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



సామర్లకోట సదస్సులో మాట్లాడుతున్న రాజ్ కుమార్


కోటనందూరులో నినదిస్తున్న నాయకులు పద్మ, ఆశ వర్కర్లు



కాకినాడ ధర్నాచౌక్ వద్ద దీక్షలో కూర్చొన్న ఉద్యోగులు

సమస్యలపై ఉద్యోగుల రిలే దీక్షలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఎపి జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు పితాని త్రినాథ్ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద జిల్లా నుంచి ఉద్యోగులు పాల్గొని రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఫ్యాప్టో జిల్లా కమిటీ చైర్మన్, ఎపి జెఎసి జిల్లా అధ్యక్షుడు పితాని త్రినాథ్ మాట్లాడుతూ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని,11వ పిఆర్‌సి ప్రతి పాదించిన స్కేల్స్ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలను పెంచాలని డిమాండ్ చేశారు. **కరప** తహశీల్దార్ కార్యాల యం వద్ద ఎపిజెఎసి జిల్లా అధ్యక్షులు కే చంద్రశేఖర్ కార్యదర్శి కె రాజగోపాలరావు ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. దీక్షలకు జిల్లా కార్యదర్శి డాక్టర్ వీరయ్య, కాకినాడ రూరల్ జనసేన పార్టీ ఇంచార్జ్ పంతం నానాజీ మద్దతు తెలిపారు.

పారదర్శకంగా బదిలీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లో అనుబంధ విభాగాల్లో ఒకే చోట ఐదు సంవత్సరాలుగా పనిచేసి, పూర్తి చేసుకున్న కానిస్టేబుల్ స్థాయి నుండి ఎస్ఐ స్థాయి వరకు పోలీస్ సిబ్బంది బదిలీల ప్రక్రియలు పూర్తి పారదర్శంగా నిర్వహిస్తామని ఎస్‌పి సతీష్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన పోలీస్ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది పోలీస్ స్టేషన్లో ఖాళీల వివరాలను సులువుగా ఎంపిక చేసుకునే విధానం సులువుగా ఎంపిక చేసుకున్న విధంగా కౌన్సిలింగ్ నిర్వహించామని, సిబ్బందిని ఒక్కొక్కరు అని పిలిచే ఇదివరకు పనిచేసిన సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ సొంతం మండలాలను మినహాయించి మిగిలిన పోలీస్ స్టేషన్లో ఖాళీల ఆధారంగా ప్రొజెక్ట్ స్క్రీన్ ద్వారా చూపించే వరకు కోరుకున్నచోట బదిలీలు ఇచ్చినట్టు తెలిపారు. బదిలీల కౌన్సిలింగ్‌కు మొత్తం 53 మంది సిబ్బంది పిలువగా వారిలో ఒక ఎస్ఐ, నలుగురు హెడ్ కానిస్టేబుల్, 48 మంది పోలీస్ కానిస్టేబుల్స్ ఉన్నారన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్‌పి పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



బాబును నమ్మే స్థితిలో ప్రజలు లేరు

- వైసిపి నాలుగేళ్ల పాలన సభలో మంత్రి దాడిశెట్టి రాజా

ప్రజాశక్తి - తుని

చంద్రబాబు కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన నాలుగు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా తుని పట్టణంలో వైయస్సార్ విగ్రహానికి పూలదండ వేసి , కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మంత్రి రాజా మాట్లాడుతూ చంద్రబాబు మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో కల్లబొల్లి మాటలని, గతంలో ముఖ్యమంత్రి చేసినప్పుడు అక్క చెల్లెమ్మలకు డ్వాక్రా రుణాలు, బంగారం రుణమాఫీ చేస్తానని హామీని నెరవేర్చలేదని ప్రజలకు గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లలో ఇచ్చిన హామీలను 85 శాతం నెరవేర్చారన్నారు. ప్రజా సంక్షేమం, పేద ప్రజల అభివృద్ధికి పథకాలు అందించి నందమూరి తారక రామారావు, కీ.శే. వైయస్ రాజశేఖర్ రెడ్డిలు ప్రజల మనసుల్లో స్థిర స్థాయిగా నిలిచార న్నారు. ఆ తర్వాత జగన్మో హన్ రెడ్డి ప్రజల మనసును గెలుచు కున్నారన్నారు. ఎన్‌టిఆర్ రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని ఎత్తివేసి, కేజీ 5 చేసిన ఘనుడు చంద్రబాబు అని ఆయన అన్నారు.నమ్మి ఓట్లు వేస్తే ప్రజలను నట్టేట ముంచేస్తాడని అన్నారు. కార్యక్రమంలో కోట నందూరు, తొండంగి, తుని రూరల్, పట్టణ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ మాకినేడు బాబు, వైస్ చైర్మన్ వెలగా వెంకట కృష్ణజీ, ఎంపిపిలు లగుడు శ్రీనివాస్, బొప్పన రాము, రేలంగి రమణ గౌడ్, షేక్ క్వాజా, తుని మున్సిపల్ చైర్మన్ ఏలూరు సుధారాణి బాలు, పామర్తి మహేష్, జగటాల కోట సత్తిబాబు, గరిసింగు దొరబాబు పాల్గొన్నారు. **కాకినాడ** జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, సీఈవో ఎన్ వివి సత్యనారాయణ సారధ్యంలో కేకును కోసి ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సూపరింటెండెంట్లు, ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ఆర్.రమేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.


తుని బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి రాజా


జడ్‌పిలో సంబరాలు చేస్తున్న జడ్‌పి చైర్మన్ వేణుగోపాలరావు

రుణ ప్రణాళిక లక్ష్యాల అమలుకు కృషి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ కలెక్టరేట్ వివేకానందహాల్‌లో మంగళవారంలీడ్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ అధ్యక్షతన జిల్లా సలహా కమిటీ (డిసిసి), జిల్లాస్థాయి సమీక్ష కమిటీ (డిఎల్‌ఆర్‌సి) సమావేశాలు జరిగాయి. జాయింట్ కలెక్టర్ ఇలక్కియ ఎల్‌డిఒ పిఎం పూర్ణిమ, సమావేశ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ కె.సాయి మనోహర్, ఎల్‌డీఎం సీహెచ్‌ఎస్‌వీ ప్రసాద్‌తో కలిసి 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై బ్యాంకర్లకు సూచించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక కింద వ్యవసాయ రంగానికి రూ. 9,830 కోట్లు, ఎంఎస్‌ఎంఈ (ఎగుమతులు సహా) రంగానికి రూ. 3,170 కోట్లు, విద్యారంగానికి రూ. 88 కోట్లు, హౌసింగ్‌కు రూ. 416 కోట్లు, ఇతర ప్రాధాన్య రంగ అడ్వాన్సులకు రూ. 118 కోట్లు వెరసి ప్రాధాన్య రంగానికి మొత్తం రూ. 13,622 కోట్లుగా, నాన్ ప్రయారిటీ సెక్టార్ అడ్వాన్సులకు రూ. 3,451 కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించినట్లు వివరించారు. . ఎపి టిడ్కోకు సంబంధించి 5,064 మందికి రుణాలు మంజూరు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3,543మందికి రుణాలు మంజూరయ్యాయని మిగి లిన దరఖాస్తులను జూన్ 10లోగా పరిష్కరించాలన్నారు. కెసిసి-పశు సంవర్ధక, కెసిసి-మత్స్య రంగ రైతులకు రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ సూర్యప్రకాష్‌రావు, జిల్లా మత్స్య అధికారి పివి సత్య నారాయణ, బ్యాంకుల అధికారులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

నేరాలు ఘోరాలు



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లతో ప్రత్యేకాధికారి ప్రేమ్ కాజల్

కాకినాడలో నకిలీ మద్యం ర్యాకెట్ ఐదుగురి అరెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జి. ప్రేమ్ కాజల్ ఆధ్వర్యంలో సిబ్బంది కాకినాడ రూరల్ మండలం వాకలపూడి శ్రీనివాస నగర్‌లో సుంకం చెల్లించని యానాం నుంచి అక్రమంగా దిగుమతి చేసి నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను, నకిలీ లేబుళ్లను, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని, ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జి. ప్రేమ్ కాజల్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అనుమతించిన నకిలీ లేబెల్‌లను ముద్రించి వాటిని జీఆర్‌వో(గవర్నమెంట్ రిటైల్ అవుట్లెట్) రద్దీ అమ్మకపు వేళలైన సాయంత్ర సమయాలలో ఏ రోజుకు ఆ రోజు గోడౌన్ నుండి తెచ్చుకొని అమ్మకాలు జరపగా మిగిలిన మద్యం ను మరలా గోడౌన్‌లో దాచుకుంటూ అక్రమార్జన చేస్తున్నారన్నారు. దీనిపై వచ్చిన సమాచారంతో నిఘా ఉంచి సెబ్ అధికారులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి (1337) వేరు వేరు బ్రాండ్‌ల మద్యం సీసాలను స్వాధీనపరచుకొని, వేరు వేరు బ్రాండ్ లకు చెందిన (4177) నకిలీ లేబెల్ లను మరియు 5 సెల్ ఫోన్ లను సీజ్ చేసి, కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురానికి చెందిన కరీ రాజా, కర్రీ విజయ్ కుమార్, కాకినాడ చెందిన గంపల నాగ వెంకట జ్ఞానేశ్వర కుమార్‌ను, గైగోలుపాడుకు చెందిన నకిలీ లేబెల్ తయారీదారుడు పాలిక రాజేష్, తూరంగికి చెంది మలిరెడ్డి మణికంఠ లను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. యానాంకు చెందిన దువ్వారపు శివ ప్రసాద్ (చంటి) పరారీలో ఉన్నాడని తెలిపారు. ఈ కేసును కాకినాడ నార్త్ సెబ్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. నకిలీ లేబుల్ రాకెట్‌ను కేసులో డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డాక్టర్ జి. ప్రేమ్ కాజల్ వారి ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ సిహెచ్ అజయ్ కుమార్ సింగ్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సెబ్- పి. సునీల్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ బి. వెంకటేశ్వర రావు, ఎన్ఫోర్స్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ జె. విజయ్ కుమార్, సిబ్బంది - ఇ. ప్రసాద్, కె. నవీన్, జి. వెంకటరమణ లను జిల్లా ఎస్‌పి ఎస్. సతీష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

మహిళ మెడలో బంగారు ఆభరణాల చోరీ

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మహిళ మెడలో గుర్తు తెలియని వ్యక్తులు బంగారం ఆభరణాలను చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. ఎదుర్లంక గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జిఎంజి బాలయోగి గ్రామాని చెందిన మట్టపర్తి చంద్రావతి ఎదుర్లంక సెంటర్ కు వెళ్లి తిరిగివస్తోంది. ఆమె ఇంటి సమీపం వద్దకు వచ్చేసరికి గుర్తు తెలియని వ్యక్తులు బైక్ పై వచ్చి ఆమె మెడలోని 2 కాసుల బంగారం అభరణాలను అపహరించారు. బాధితురాలు పోలీసుల ఫిర్యాదు చేసిందని ఐ.పోలవరం ఎస్ఐ సిహెచ్.రాజేష్ తెలిపారు. దీనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకున్న అధికారులు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం శివారులో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న మట్టి తవ్వకాలను ఎస్ఇబి, పోలీస్, రెవెన్యూ అధికారులు మంగళవారం అడ్డుకున్నారు. మట్టి తరలింపు సిద్ధంగా ఉన్న 3 లారీ లు, 2 జెసిబిలను సీజ్ చేసి అంగర పోలీస్‌స్టేషన్ కు తరలించారు. దీనిపై మైనింగ్ అధికారులకు నివే దిం చి నట్లుతహశీల్దార్ కె.సూర్యారావు, ఎస్ఐ చంటి తెలిపారు.

'ఎస్‌సిలకు రుణాలు ఇవ్వడంలో వివక్ష'

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఎస్‌సిలకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకు అధికారులు వివక్ష చూపుతున్నారనిసామాజిక కార్యకర్త బీర సత్యనారాయణ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రుణాలిచ్చి ఆదుకోవాల్సిన బ్యాంకర్లు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, బ్యాంకుల చుట్టూ తిరిగినా కనికరించడం లేదన్నారు. ష్యూరిటీలు పెడితేనే రుణాలులిస్తామని బ్యాంకు అధికారులు చెప్పడంతో దిక్కు తోచని స్థితిలో ఎస్ సి వర్గాలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ష్యూరిటీలు పెట్టేస్థోమతే వుంటే రుణాలకోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అగత్య మేముందని అన్నారు. ఎస్‌సి రుణాల మంజూరు విషయంలో స్థానిక ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ స్పందించి సిఎం జగన్ దష్టికి తీసుకొని వెళ్ళాలని అన్నారు.

జెవికె కిట్ల పంపిణీపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండల జెవికె స్టాకు పాయింటు ఏర్పాటు చేసిన గిరిజన సంక్షేమ స్కూల్‌ను శనివారం ఆర్‌జెడి నాగమణి ఆకస్మికంగా తనిఖీలు చేసి పరిశీ లించారు. ఆమె మాట్లాడుతూ జెవికె కిట్లు పంపిణీ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, వచ్చిన ప్రతీ ఐటమ్‌పై అవగాహన ఉండాలన్నారు. జెవికె ఐటమ్స్‌ను పరిశీలించి ఆఫీసు సిబ్బందికి, సిఆర్‌పిలకు, పార్టు టైం ఇన్‌స్ట్రకర్లకు పలు సూచనలు ఇచ్చారు. పాఠ్య పుస్తకాలు ఈ విద్యా సంవత్సరంలో తరగతి, టైటిల్ వారీగా ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని, బాలురు బాలికల వారీగా ఒకటి నుండి పదో తరగతులకు కేటాయించిన యూనిఫార్మ్ కొలతలు ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు, విద్యాశాఖ సిబ్బంది, పార్టుటైమ్ ఇన్‌స్ట్రక్టర్‌లు పాల్గొన్నారు.

యానాం వార్తలు



సిఐటియు ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న కార్మికులు

ఘనంగా సిఐటియు పతాకావిష్కరణ

ప్రజాశక్తి - యానాం

యానాం సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముం దుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిఐటియు సమన్వయ కమిటీ కన్వీనర్ కుంచె సత్యనారాయణ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కార్మిక సమస్యలపై పోరాటానికి సిఐటియు ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని, కార్మికులందరూ ఐక్యతగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులందరికీ స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పెయ్యిల వెంకటేశ్వరరావు, సలాది నాగేశ్వరరావు, నాగరాజు, సబ్బతి దుర్గా మహేష్, వెంకట్,రేపు విష్ణు, సత్యనారాయణ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి పాఠశాలలు ప్రారంభం

విద్యార్థులు వేసవి సెలవులు ముగించుకుని 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి పుదుచ్చేరి, కారైకల్, మాహే, యానాంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు వచ్చేనెల 7వ తేదీన పాఠశాలలను పున్న ప్రారంభించాలని విద్యా శాఖ మంత్రి ఎ నమ్మశివాయం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పి.ప్రియదర్శి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గాలి వాన బీభత్సం



చెట్లను తొలగిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

యానాం ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం గాలి వాన బీభత్సం సృష్టించింది. పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. రోడ్డుకు అడ్డుగా పడ్డ చెట్లను తొలగించేందుకు అగ్నిమాపక సిబ్బంది చర్యలు చేపట్టి వాటిని తొలగించారు. చెట్లు విద్యుత్ తీగలపై పడడంతో పలు గ్రామాల్లో విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులు నీట మునగడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. ఫెర్రీ రోడ్, కురసం పేట, కనకాల పేట,సుభద్ర నగర్ తదితర గ్రామాల్లో భారీ చెట్లు విరిగిపడ్డాయి.

అధికారిక లాంఛనాలతో దొమ్మేటి అంత్యక్రియలు

ప్రజాశక్తి - కాజులూరు

మాజీ ఎంఎల్ దొమ్మేటి వెంకటేశ్వర్లు అంత్యక్రియలు అధికార లాంఛనాలతో నిర్వహించారు. కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న తాళ్లరేవు మాజీ ఎమ్మెల్యే దొమ్మేటి వెంకటేశ్వర్లు సోమవారం రాత్రి కాకినాడ ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించారు. మంగళవారం ఆయన స్వగ్రామమైన కాజులూరు మండలం దుగ్గుదూరులో అధికార లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహించారు. అంతకుముందు దోమ్మేటి నివాసం వద్ద రాష్ట్ర సమాచార శాఖ బిసి సంక్షేమ నమస్కారం మంత్రి చెల్లు బోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాజీ మంత్రి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, అమలాపురం మాజీ ఎంపీ హర్ష కుమార్ పలువురు ప్రజాప్రతినిధులు వైసిపి, టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు, ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ కాకినాడ రూరల్ గైగోలు పాడులో దొమ్మేటి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.2004 సంవత్సరంలో దోమ్మేటి వెంకటేశ్వర్లు తాళ్లరేవు నియోజకవర్గ నుండి మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావుపై అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎల్ఎగా గెలు పొందారు. అనంతరం పేదలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేశారు. 1987లో కాజులూరు మండల పరిషత్ అధ్యక్షు లుగా ఎన్నికయి కాంగ్రెస్‌పార్టీలో అనేక పదవులు నిర్వర్తించారు. తాళ్లరేవు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థిగా మూడుసార్లు పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ 1999లో ఇండిపెండెంట్‌గా మరలా ఓడిపోయినప్పటికి, 2004లో మంత్రి చిక్కాల రామచంద్రరావు పై ఎంఎల్ఎగా గెలు పొందారు. తాళ్లరేవు నియోజకవర్గం కనుమరుగు కావడంతో కాకినాడ రూరల్‌పై దృష్టి సారించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేశారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు వుండగా దొమ్మేటి ఎంఎల్ఎగా గెలిచిన అనంతరం కుమారుడు సామర్లకోట వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దొమ్మేటి పార్థిక దేహాన్ని సందర్శించేందుకు అభిమానులతో గ్రామం కిక్కిరిసిపోయింది.



అధికార లాంఛనాలతో దొమ్మేటి అంత్యక్రియల ఏర్పాట్లు

అరబిందో ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - అన్నవరం (తొండంగి)

కాకినాడ జిల్లా తొండంగి మండలం కె పెరుమాళ్ళపురం గ్రామంలో కాకినాడ సెజ్ ఆధ్వర్యంలో 29, 30 వ తేదీలలో చర్మ వ్యాధులు, నేత్ర వ్యాధుల చికిత్స శిబిరాలు నిర్వహించారు. మంగళవారం తలపంటిపేట అరబిందో ఆరోగ్య కేంద్రం ఆవరణలో 'ఉచిత కంటి వైద్య శిబి రాన్ని నిర్వ హించి 223 మందికి డాక్టర్ సిహెచ్. అలేఖ్య నేతత్వంలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వారిలో 35 మందిని కేటరాక్ట్ శస్త్రచికిత్సకు గుర్తించారు 68మందికి కళ్లజోళ్ళు అందజేశారు. గుర్తించిన రోగుల శస్త్ర చికిత్సలకు సుమారు రూ. 2 లక్షల 10వేలు, కళ్లజోళ్లకు సుమారు రూ. 2 లక్షల 50 వేల ఖర్చు అంతా ఆరబిందో కాకినాడ సెజ్ భరిస్తుందని, నిర్వాహకులు తెలిపారు వీరికి ఉచిత ప్రయాణ, బోజన సదు పాయం కల్పించామని, పోస్ట్ ఆపరేట్ ఫాలోఅప్ కూడా చేస్తామని 'ఆపరేషన్ పూర్తి అయినా పేషెంట్లను శ్రీ కిరణ్ కంటి ఆస్పత్రి వాహనంలో తిరిగి వారి గ్రామాలకు చేరుస్తామని నిర్వాహకులు తెలియ జేశారు. ఇతర కంటి సమస్యలతో బాధ పడు తున్న 27 మందికి అదనపు పరీక్షల నిమిత్తం శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రికి, ఇతర ఆస్పత్రులకు రిఫర్ చేశారు మొదటి రోజు కె.పెరుమాళ్ళపురం దుర్గా మాత దేవాలయం వద్ద జరిగిన చర్మ వ్యాధుల వైద్య శిబిరంలో ప్రముఖ స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్ బాలాజీ 150 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచి తంగా మందులు అందజేశారు.

శానిటేషన్ నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం

- పెద్దాపురం కౌన్సిల్ సమావేశంలో నిలదీసిన కౌన్సిలర్లు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణ పరిధిలో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉన్నా అధికా రులు పట్టించుకోవటం లేదని వైసిపి కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ అధికారు లను నిలదీశారు. మంగళ వారం చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో ఉన్న సానిటరీ అసిస్టెంట్లు సిబ్బందితో పారిశుధ్య పనులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తు న్నారన్నారు. వెంటనే పట్టణ మంతా పారిశుధ్య నిర్వహణ మెరుగు పరచాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాప్రతి నిధులు త్సలికి సత్యభాస్కరరావు, పప్పల దుర్గారావు, ఆకుల కృష్ణ బాపూజీ, విడదాసరి రాజాలు మాట్లాడుతూ ప్రధాన డ్రెయినేజీలన్నీ పూడుకుపోయాయని, పాండవుల మెట్ట వద్ద శతాబ్ది పార్కు నిండా గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగి పోతున్నాయని, జగనన్న లే అవుట్‌లో లబ్ధిదారులకు సహాయ సహకారాలు అందించాలని, సెంటర్ లైటింగ్ సిస్టం సక్రమంగా లేదని, అన్ని లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ మాట్లాడుతూ అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర, వైస్ చైర్ పర్సన్ కనకాల మహాలక్ష్మి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు, మున్సిపల్ డిఇఇ ఆదినారాయణరావు, ఎఇ కృష్ణ జీవప్రసాద్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యత అవసరం

ప్రజాశక్తి- పెద్దాపురం



విద్యార్థినికి బహుమతులు అందజేస్తున్న సీఐ అబ్దుల్ నబీ

ప్రతి విద్యార్థి విద్యాబి వృద్ధితో పాటు సామాజిక బాధ్యతను కూడా పెంపొందించుకోవాలని పెద్దాపురం సిఐ షేక్ అబ్దుల్ నబీ అన్నారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ మంగళవారం నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్య నేర్చుకోవడం ద్వారా సామాజిక బాధ్యత అలవడుతుందన్నారు. చిన్ననాటి నుండి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకొని వాటిని పాటించాలన్నారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యాన్ని సామాజిక హితం, మానవతా విలువల కోసమే వినియోగించాలన్నారు. అనంతరం ఆయన ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల పరిధిలోని జడ్‌పి ఉన్నత పాఠశాలల విద్యార్థులు, పెద్దాపురం పట్టణానికి చెందిన ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు. ఈ సభలో సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోష్యుల కృష్ణ బాబు, యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ప్రభాకర్ వర్మ, చంద్రశేఖర్, జెవివి నాయకులు బి అనంతరావు, సైన్స్ అండ్ టెక్నాలజీ జిల్లా కన్వీనర్ బుద్దా శ్రీనివాస్, శివశంకర్, పద్మావతి, నెక్కల రవిచంద్ర, అమృత, నమ్రత, మంజుల, పూజిత, ఐశ్వర్య, జ్యోత్స్న,బాల మురళీకృష్ణ, కూనిరెడ్డి అరుణ, డి.కృష్ణ, ఆర్ వీర్రాజుపాల్గొన్నారు.

బిసిలకు రక్షణ చట్టం ప్రకటనపై టిడిపి నాయకుల హర్షం

ప్రజాశక్తి-యంత్రాంగం

ఇటీవల రాజమహేంద్రవరంలో నిర్వహించిన మహానాడులో టిడిపి అధికారంలోకి వస్తే బిసిలకు రక్షణ చట్టం తీసుకువస్తానని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటిచిండంపై పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తంచేశారు. వివరాలు ఇవి..

రావులపాలెం బిసిలకు రక్షణ కోసం చట్టం తీసుకువస్తానని చంద్రబాబు ప్రకటించడంపై రావులపాలెం మండలం టిడిపి నాయకులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి బిసి సెల్ కార్యవర్గం హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు కాసా విజయ్ సాగర్ మాట్లాడుతూ మహానాడు సందర్భంగా రాజమహేంద్రవరంలో టిడిపి విడుదల చేసిన మ్యానిఫెస్టోలో బిసిలకు రక్షణ చట్టం తీసుకురావాలని పార్టీ అధ్యక్షుడు అచ్చెం నాయుడుతో సహా పలువురు నేతలు ప్రతిపాదించడం వెనువెంటనే చంద్రబాబు నాయుడు ఆమోదించడం హర్షణీయం అన్నారు. **అయినవిల్లి** టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిలకు రక్షణ కోసం చట్టం తీసుకువస్తానని నారా చంద్రబాబు ప్రకటించడంపై రాష్ట్ర బిసి సాధికార ఎంబీసీ కన్వీనర్ పెంద్రరమేష్ మంగళవారం ఒక ప్రకనటలో హర్షం వ్యక్తంచేశారు. **కొత్తపేట** బిసిలకురక్షణ చట్టం చేస్తామన్న చంద్రబాబు ప్రకటనపై కొత్తపేట బిసి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దీనిపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు రెడ్డి రామకృష్ణ, ఆ పార్టీ కొత్తపేట శాఖ అధ్యక్షుడు గుబ్బల మూర్తి విలేకరులతో మాట్లాడారు.

బిసిలపై చంద్రబాబుకు కపట ప్రేమ

ప్రజాశక్తి- రాజోలు

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మళ్లీ తన మాయమాటలతో బిసిల పట్ల కపట ప్రేమని ప్రదర్శించడానికి ప్రయత్నిస్తున్నారని వైసిపి రాష్ట్ర యువజన కార్యదర్శి, రాష్ట్ర నెడ్ కాప్ డైరక్టర్ పాటి శివకుమార్ అన్నారు. మంగళవారం సఖినేటిపల్లి లోని తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిసిలంతా చంద్రబాబు అబద్ధపు హామీలని విశ్వసించరన్నారు.

పిడుగులతో కూలిన చెట్లు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు మండలంలో మంగళవారం కురిసిన వర్షం, ఈదురు గాలులకు కాజీపేట జార్జిపేట ఎంఎల్ కె నగర్ లో కొబ్బరి చెట్టు కూలి విద్యుత్ తీగలపడ్డాయి, . మరో చెట్టు పడటంతో మోటార్ సైకిల్ ధ్వంసం అయింది. కొబ్బరి చెట్టుపై పిడుగు పడి చెట్టు దగ్ధమైంది. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. స్థానిక యువకులు చెట్లను తొలగించారు. తాళ్లరేవు పంచాయతీ గుత్తుల వారి పాలెంలో విద్యుత్ లైను పలుచోట్ల ఈదురుగాలులకు తెగిపోవడంతో విద్యుత్ శాఖ సిబ్బంది తాత్కాలిక మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.

In The Court Of The Deputy Registrar Of Chits / Arbitrator, Kakinada
Present: Smt. P.Rama Lakshmi Patnaik District Registrar, Kakinada
A.A.C.F.No. 76/2022

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited Rep. by the Manager, Kakinada ...Disputant

AND

V.B.Yellam Raju and Others ...Opponents

Opp-8: Gullapudi Kalyan Subhakar, S/o. Late Gullapudi Nooka Veera Naga Satya Vara Prasad, Employee, R/o. D.No. 28-7-52, Chittoori Vari Street, Near Baba Temple, Kakinada.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూట్ కంపెనీ వారికి రావలసిన బాకీ రూ.14,27,228/- కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు అవార్డు నిమిత్తం పలుమార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనలేదు. కావున ది.07-06-2023 తేదీన ఉదయం గం॥ 11:00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, ఆర్బిట్రేటర్, కాకినాడ వారి ఎదుట హాజరుకాగలరు. లేని ఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును.

By Order Of
DEPUTY REGISTRAR OF CHITS
Kakinada.

In The Court Of The Deputy Registrar Of Chits / Arbitrator, Kakinada
Present: Smt. P.Rama Lakshmi Patnaik District Registrar, Kakinada
A.A.C.F.No. 78/2022

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited Rep. by the Manager, Kakinada ...Disputant

AND

M/s. Vectus World and Others ...Opponents

Opp-1: M/s. Vectus World, Rep. By K.Swathi, Managing Partner, Plot No. 23&24, Road No.3, IDA Phase-II, Ramanayyapeta, Kakinada.
Opp-2: Neelam Satyavathi, W/o. N.Venkata Rama Rao, Partner, M/s. Vectus World, Plot No.23&24, Road No.3, IDA Phase-II, Ramanayyapeta, Kakinada, R/o. D.No. 51-9-21, Gudimetla Vari Street, Jagannaickpur, Kakinada.
Opp-4: Kandula Chalama Raju, S/o. K.Ramarao, Partner, M/s. Vectus World, Plot No.23&24, Road No.3, IDA Phase-II, Ramanayyapeta, Kakinada, R/o. D.No. 28-7-54, Chitturi Vari Sandu, Kakinada.
Opp-6: Siddireddy Aruna, D/o. S.Jagadeeswara Rao, Partner, M/s. Vectus World, Plot No.23&24, Road No.3, IDA Phase-II, Ramanayyapeta, Kakinada, R/o. D.No. 3-104, Katravulapalli, Jaggampeta.
Opp-7: Neelam Venkata Ramesh, S/o. N.V.Rama Rao, Post Box 3, S.C.Railway, Port Railway Station, Kakinada, R/o. D.No. 50-1-5A, Beside HDFC ATM, Jagannaickpur, Kakinada.
Opp-9: Chikatla Srinivas, S/o. Ch.Satyanarayana, Multi Health Supervisor (M), Primary Health Centre, Dugguduru, Kajuluru Mandal, R/o. D.No. 11-7-1, Power House Street, Ramaraopeta, Kakinada.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూట్ కంపెనీ వారికి రావలసిన బాకీ రూ.5,01,411/- కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1, 2, 4, 6, 7, 9వ అపోనెంట్ అయిన మీకు పలుమార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనలేదు. కావున ది.07-06-2023 తేదీన ఉదయం గం॥ 11:00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, ఆర్బిట్రేటర్, కాకినాడ వారి ఎదుట హాజరుకాగలరు. లేని ఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును.

By Order Of
DEPUTY REGISTRAR OF CHITS
Kakinada.

మహారాజశ్రీ పిఠాపురం అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 76/2018

Between:
గాడికోయిల అప్పారావు -వాది
మరియు
గాడికోయిల సుబ్బారావు వగైరా -ప్రతివాదులు

6వ ప్రతివాది: పసుపురెడ్డి చక్రయ్య, S/o. తెలియదు, వయస్సు 45 సం॥లు, ఆంజనేయస్వామి బొమ్మ వెనుక, పసుపురెడ్డి వారి వీధి, రాజుపాలెం గ్రామం, కిర్లంపూడి మండలం, కాకినాడ జిల్లా.
7వ ప్రతివాది: పసుపురెడ్డి వీరబాబు, S/o. చక్రయ్య, వయస్సు 24 సం॥లు, ఆంజనేయస్వామి బొమ్మ వెనుక, పసుపురెడ్డి వారి వీధి, రాజుపాలెం గ్రామం, కిర్లంపూడి మండలం, కాకినాడ జిల్లా.

నోటీసు

యిందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా వాది దాఖలు చేసిన పంపకం దావాలో మీకు ఎన్నిమార్లు సమనులు పంపినను అదే చిరునామాలో ఉంటూ పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీ యొక్క హాజరు నిమిత్తం పై కోర్టులో ది. 16-6-2023 సం॥ తేదీన వాయిదా ఉన్నందున ఆ తేదీ ఉదయం 10.30 గం॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియచేయని ఎడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడును అని యిందు మూలముగా తెలియచేయడమైనది.

శ్రీమతి వి.యస్.కమలలయం
వాది యొక్క న్యాయవాది, పిఠాపురం
సెల్: 9246697166

మహారాజశ్రీ 6వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
I.A.No. 77/2023
O.S.No. 147/2023

బిట్వీన్:
ఓదూరి దుంబు మహేష్ ...పిటీషనరు /వాది
అండ్
కనుబుద్ది సునీత, భర్త: పరశురామ, హిందువు, వయస్సు 31, R/o. S.F-8, బ్లాక్ నెం.85, గవన్నమెంటు అపార్టుమెంట్సు, ఆవరోడ్డు, రౌతు నగర్ రాజమండ్రి, తూ॥గో॥జిల్లా.
...రెస్పాండెంటు /ప్రతివాది

పై నెంబరు పిటీషనులో రెస్పాండెంటు /ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది.21-06-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై పిటీషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Md.M.విస్సీ
అడ్వకేట్,
రాజమండ్రి,
రాజమండ్రి.
30-5-23.

మహారాజశ్రీ 6వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
O.S.No. 147/2023

బిట్వీన్:
ఓదూరి దుంబు మహేష్ ...వాది
అండ్
కనుబుద్ది సునీత, భర్త: పరశురామ, హిందువు, వయస్సు 31, R/o. S.F-8, బ్లాక్ నెం.85, గవన్నమెంటు అపార్టుమెంట్సు, ఆవరోడ్డు, రౌతు నగర్ రాజమండ్రి, తూ॥గో॥జిల్లా.
...ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది.21-06-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు దావా మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Md.M.విస్సీ
అడ్వకేట్,
రాజమండ్రి,
రాజమండ్రి.
30-5-23.

In The Court Of The Deputy Registrar Of Chits / Arbitrator, Kakinada
Present: Smt. P.Rama Lakshmi Patnaik District Registrar, Kakinada
A.A.C.F.No. 81/2022

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited Rep. by the Manager, Kakinada ...Disputant

AND

M/s. Vectus World and Others ...Opponents

Opp-1: M/s. Vectus World, Rep. By K.Swathi, Managing Partner, Plot No. 23&24, Road No.3, IDA Phase-II, Ramanayyapeta, Kakinada.
Opp-4: Kandula Chalama Raju, S/o. K.Ramarao, Partner, M/s. Vectus World, Plot No.23&24, Road No.3, IDA Phase-II, Ramanayyapeta, Kakinada, R/o. D.No. 28-7-54, Chitturi Vari Sandu, Kakinada.
Opp-5: Neelam Satyavathi, W/o. N.Venkata Rama Rao, Partner, M/s. Vectus World, Plot No.23&24, Road No.3, IDA Phase-II, Ramanayyapeta, Kakinada, R/o. D.No. 51-9-21, Gudimetla Vari Street, Jagannaickpur, Kakinada.
Opp-6: Siddireddy Aruna, D/o. S.Jagadeeswara Rao, Partner, M/s. Vectus World, Plot No.23&24, Road No.3, IDA Phase-II, Ramanayyapeta, Kakinada, R/o. D.No. 3-104, Katravulapalli, Jaggampeta.
Opp-9: Chikatla Srinivas, S/o. Ch.Satyanarayana, Multi Health Supervisor (M), Primary Health Centre, Dugguduru, Kajuluru Mandal, R/o. D.No. 11-7-1, Power House Street, Ramaraopeta, Kakinada.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూట్ కంపెనీ వారికి రావలసిన బాకీ రూ.10,54,302/- కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1, 4, 5, 6 మరియు 9వ అపోనెంట్ అయిన మీకు పలుమార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనలేదు. కావున ది.07-06-2023 తేదీన ఉదయం గం॥ 11:00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, ఆర్బిట్రేటర్, కాకినాడ వారి ఎదుట హాజరుకాగలరు. లేని ఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును.

By Order Of
DEPUTY REGISTRAR OF CHITS
Kakinada.

నోటీసు
మహారాజ శ్రీ అమలాపురం రెండవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.47/23, 48/23, 49/23 in I.A. 584/15 in O.S.22/15

Between:
పెంటపాటి బాలాజీ ...వాది
AND
1) మట్టపర్తి సత్యవతి (Died)
2) గుత్తుల నారాయణమ్మ (Died) మరియు 3 Others ...ప్రతివాదులు

3వ ప్రతివాది: బొక్కా రమణ, W/o. వెంకటేశ్వరరావు, D.No.2-1-71, మెయిన్ రోడ్డు, అమలాపురం.
4వ ప్రతివాది: మట్టపర్తి దుర్గ, W/o. రాంబాబు, D.No.2-1-71, మెయిన్ రోడ్డు, అమలాపురం.

పై దావాలో వాది గారు Specific Performance of Agreement నిమిత్తం మొదటి ప్రతివాది, రెండవ ప్రతివాది మీద దావా వేసినారు. వారి మరణానంతరం 1టవ ప్రతివాది మట్టపర్తి సత్యవతి గారికి మీలో 3వ, 4గవ ప్రతివాదులు వారసులుగా మీకూ ఎన్నిసార్లు నోటీసులు పంపినను పై అడ్రస్‌లో ఉంటూ తీసుకోకుండా కాలయాపన చేస్తు ఉండడం వల్ల శ్రీ కోర్టువారు మీకు నోటీసు ఆర్డర్ వేసినారు. మీలో ది.16-6-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు ప్రత్యక్షంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమునకు కేసు కొట్టివేయుదురు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
T.S.S KAMAL
Advocate, Amalapuram
తే.29-5-23. Cell: 70136 65313

నోటీసు
మహారాజశ్రీ అమలాపురం రెండవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.44/23, 45/23, 46/23, 50/23, 51/23, 52/23 in I.A.584/15 in O.S.22/2015

Between:
పెంటపాటి బాలాజీ ...వాది
AND
1) మట్టపర్తి సత్యవతి (Died)
2) గుత్తుల నారాయణమ్మ (Died) మరియు 3 Others ...ప్రతివాదులు

3వ ప్రతివాది: బొక్కా రమణ, W/o. వెంకటేశ్వరరావు, D.No.2-1-71, మెయిన్ రోడ్డు, అమలాపురం.
4వ ప్రతివాది: మట్టపర్తి దుర్గ, W/o. రాంబాబు, D.No.2-1-71, మెయిన్ రోడ్డు, అమలాపురం.
5వ ప్రతివాది: గుత్తుల నాగరాజు, S/o. సూర్యనారాయణ, D.No.6/40/2, ముత్యాలమ్మ గుడి వెనకాతల, ముంగండ, పి.గన్నవరం మండలం.

పై దావాలో వాది గారు Specific Performance of Agreement నిమిత్తం మొదటి ప్రతివాది, రెండవ ప్రతివాది మీద దావా వేసినారు. వారి మరణానంతరం వారికి వారసులుగా 1టవ ప్రతివాది మట్టపర్తి సత్యవతి గారికి 3వ, 4గవ ప్రతివాదులు వారసులుగాను మరియు 2వ ప్రతివాది అయిన గుత్తుల నారాయణమ్మ గారికి 5వ ప్రతివాది వారసుడు గాను మీకూ ఎన్నిసార్లు నోటీసులు పంపినను పై అడ్రస్ లో ఉంటూ తీసుకోకుండా కాలయాపన చేస్తు ఉండడం వల్ల శ్రీ కోర్టువారు మీకు నోటీసు ఆర్డర్ వేసినారు. మీరు ది.16-6-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు ప్రత్యక్షంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమునకు కేసు కొట్టివేయుదురు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
T.S.S KAMAL
Advocate, Amalapuram
తే.29-5-23. Cell: 70136 65313

వీలునామా పోయినది

తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ మండలం, బొమ్మూరు గ్రామ కాపురస్తులైన కొత్తపల్లి సత్యరవి కాంత్, తండ్రి: (లేటు) సూర్యనారాయణ మూర్తి తెలియ పరుచునది ఏమనగా.., ది.12-05-2023వ తేదీన నేను బైకుపై వెళ్లుచుండగా నా పంటభూమికి సంబంధించిన రిజిష్టర్డు ఒరిజినల్ వీలునామా నెం.28/2018 పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

కొత్తపల్లి సత్యరవికాంత్
డో.నెం. 102-9-351, నేతాజి నగర్, 6వ వీధి, బొమ్మూరు, రాజమహేంద్రవరం.
సెల్: 77939 55609

CHANGE OF NAME

I, **Guthula Sri Lakshmi Durga**, W/o. Guthula Venkata Ramarao, and Residing @ D.No. 9-144/1, Dommeti Vari Palem, Machavaram, Ambajipeta Mandal, East Godavari-533214. Changing my Name **Guthula Sri Lakshmi** *(Old Name)* to **Guthula Sri Lakshmi Durga** *(New Name)*, W/o. Guthula Venkata Ramarao. Hence forth I am being called as Guthula Sri Lakshmi Durga for All purposes.

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి, అమలాపురం వారి కోర్టులో
E.P. 4/2022, O.S. 4/2012

Between:
రంకిరెడ్డి రామచంద్రరావు -పిటీషనరు
AND
కుసుమ కృష్ణమూర్తి -రెస్పాండెంటు

నోటీసు ప్రకటన

To:
కుసుమ కృష్ణమూర్తి, S/o. చిన వెంకన్న, డో.నెం. 2-68, వీరన గ్రామం, అయినవిల్లి మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్.-రెస్పాండెంటు తాలూకు E.P. పిటీషను పెట్టబడి ఆస్తి వేలం వేయుటకు పిటీషను ఉత్తర్వులు జరిగియున్నవి. పిటీషనరు పై నెంబరు కోర్టులో పిటీషను దాఖలు చేసినారు. కోర్టు వారు జె.డి.ఆర్.కు ఆర్డరు 21, రూలు 54 సి.పి.సి. నోటీసులు పత్రయలు యిచ్చియున్నారు. ది. 15-6-2023 సం॥ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు రెస్పాండెంటు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పైన తెల్పిన వారి కోర్టులో హాజరు అయి ఆక్షేపణలున్నచో తెలియజేయవలెను. లేనిచో ఏకపక్ష పరోక్షముగా విచారించి తీర్మానించెదరు.

శ్రీ నల్లా ప్రభాకర్
నల్లా సురేష్‌కుమార్
శ్రీమతి నల్లా లక్ష్మీ గురుకుమారి
పిటీషనరు తరఫు న్యాయవాదులు
అమలాపురం
29-5-2023 సెల్: 9491190659

వేలం ప్రకటన
మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రాజమహేంద్రవరం
E.P. 118/2019
O.S. 104/2014

Between:
రేగుల్ల శ్రీనివాసరావు ...D.Hr
AND
1. ఇళ్ళ కృష్ణ, D/o. ఇళ్ళ త్రిమూర్తులు, హిందువు, వయస్సు 27 సం॥లు, డో.నెం. 17-197/1, గొల్లపేట, ధవళేశ్వరం, తూ॥గో॥జిల్లా.
2. ఇళ్ళ విజయలక్ష్మి, W/o. ఇళ్ళ త్రిమూర్తులు, హిందువు, వయస్సు 41 సం॥లు, గృహిణి, డో.నెం. 17-197/1, గొల్లపేట, ధవళేశ్వరం, తూ॥గో॥జిల్లా ...JDrs

పై నెంబరు E.P. గ్రంథంలో యిస్తిహారు షెడ్యూలు దాఖలా జారీ చేయబడిన ఆస్తిని ది. 15-6-2023వ తేదీన పై కోర్టులో శ్రీ కోర్టు వారు ఉదయం 10.30 గం॥లకు బహిరంగ వేలం వేయబడును. ఆసక్తి కలవారు పాల్గొని పాడుకొనవచ్చును.

వేలం కాబడు ఆస్తి వివరములు

East Godavari District, Kadiyam Sub-Registry, Rajahmundry Rural Mandal, Dowlaiswaram Village, Dowlaiswaram Gram Panchayat D.No. 17-197/1 (New) D.No. 17-197 (Old) Block No. 17, in R.S. No. 84/14 terraced building in an extent of 89-45 sq.yards = 74.78 sq.meters situated within the following boundaries.
EAST: House of Tallapragada Suryarao 56'-6"
WEST: Joint wall between this property and the property of Chellaboina Suribabu 57'-6"
SOUTH: Road 14'-3"
NORTH: Pathway 14'

With all rights of easement, doors and windows etc., with bore and electric service connection No. 8261 etc.,

DHR విలువ: రూ. 5,00,000/-
అమీనా విలువ: రూ. 6,00,000/-
మార్కెట్ విలువ: రూ. 4,50,000/-
JDr విలువ: ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి ఆజ్ఞానుసారం)
ఎస్.కుమార్, అడ్వకేట్
రాజమండ్రి
శ్యామలనగర్, రాజమండ్రి.
30-5-23



ప్రజాశక్తి

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

31 మే 2023

Advt.feature

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ తిరు కళ్యాణ మహోత్సవ ప్రత్యేక అనుబంధం

శ్రీ బాలబాలాజీ కళ్యాణోత్సవాలకు సకల ఏర్పాట్లు పూర్తి

సహాయ కమిషనర్ దాసరి శ్రీరామవరప్రసాదరావు



ఉత్తర వాహినిగా ప్రవహించే వైనతేయ గోదావరి తీరాన అప్పనపల్లిలో వెలసిన శ్రీ బాల బాలాజీ స్వామి తిరు కళ్యాణ మహోత్సవాలకు సకల ఏర్పాట్లు చేశామని దేవస్థానం సహాయ కమిషనర్, కార్య నిర్వహ ణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాద రావు తెలిపారు. కళ్యాణ మహోత్సవాల సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. కళ్యాణోత్స వాలను పురస్కరించుకుని ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్దామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతుల కల్పనకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ సిబ్బందిని సన్నద్ధం చేశామన్నారు. కల్యాణోత్సవాలను భక్తులు తిలకించేందుకు వీలుగా ఎల్‌సిడి స్క్రీన్లు ఏర్పాటు చేశామన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం 11 రూములు, 10 సింగిల్ రూముల్లో శ్రీ బాలాజీ సదన్ వసతి సదుపాయం అందుబాటులో ఉందన్నారు. ముఖ్య అతిథులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులకు జిల్లా పరిషత్ అతిథిగృహంలో వసతి సదుపాయం సిద్ధం చేశామన్నారు. ఐదు రోజులు పాటు నిర్వహించే కళ్యాణ మహోత్సవాల్లో శ్రీబాలబాలాజీ కళానికేతన్ అభివద్ధి సంఘం అప్పనపల్లి వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా మంత్రులు, శాసనసభ్యులు, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, ఎంఎల్‌సిలు, నాయకులను, యావన్మంది భక్తులను ఆహ్వానించామన్నారు.





40 ఏళ్లుగా నిత్యాన్నదానం

విరివిగా భక్తుల విరాళాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అన్నం పరబ్రహ్మ స్వరూపం.. అనే సూక్తిని పాటిస్తూ ఆలయానికి విచ్చేస్తున్న భక్తులందరికీ నిరంతరం కడుపునిండా రుచికరమైన భోజనాలు వడ్డిస్తున్నారు. ఆలయానికి వచ్చిన ఏ ఒక్క భక్తుడూ ఆకలితో అలమటించే పరిస్థితి ఇక్కడ ఉండదు. ముందుగా స్వామి వారి దివ్య దర్శనం.. ఆనక కడుపు నిండా భోజనం ఇది బాల బాలాజీ సన్నిధానంలో నిత్య అన్నదానమనే బృహత్తర కార్యక్రమంతో సాధ్యమవుతుంది. 40 ఏళ్ల క్రితం పులిహోరతో ప్రారంభమైన ఈ కార్యక్రమం నేడు పటిష్టమైన రూపంతో విజయవంతంగా అమలవుతోంది.

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ ఆలయంలో 1977లో ప్రవేశపెట్టిన అన్నదాన పథకానికి ఆద్యులు ఆలయ వ్యవస్థాపకులు మొల్లేటి రామస్వామిఆదిలక్ష్మి దంపతులు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి బాల బాలాజీ దర్శనానికి వచ్చే యాత్రికులు ఎవరూ ఆకలితో అలమటించకూడదనే సంకల్పంతోనే అన్నదాన పథకం రూపుదిద్దుకుంది. రాష్ట్రంలోనే తొలిసారిగా ఆలయంలో అన్నదానానికి నాంది పలికింది ఇక్కడే. దీన్ని ఆదర్శంగా తీసుకొని అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావు 1985 ఏప్రిల్ 6న తిరుపతిలో నిత్య అన్నదానానికి శ్రీకారం చుట్టారు. క్రమేణా రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలన్నింటిలోనూ నిత్యాన్నదానం పథకం అమలవుతోంది.

దాతల దాతృత్వంతో విజయవంతం

అన్నదాన పథకాన్ని నిరంతరాయంగా కొనసాగించడం అంటే చిన్న అంశం ఏమీ కాదు. ప్రతి ఏటా వచ్చే శాశ్వత నిత్యన్నదాన నిధికి భారీగా విరాళాలు వస్తుండడంతో ఈ పథకం విజయవంతంగా అమలవుతుంది. నిత్య అన్నదాన ట్రస్టుకు విరాళాలు ఇచ్చే భక్తులకు ఆదాయపు పన్ను చట్టం జిఒ 80 ప్రకారం పన్ను మినహాయింపు ఉందని ఆలయ సహాయ కమిషనర్ పేర్కొన్నారు.



భక్తులకు వడ్డిస్తున్న చైర్మన్ రామకృష్ణ

శ్రీబాలబాలాజీకి కురుల 'సిరులు'

ప్రజాశక్తి - మామిడికుదురు

వెంట్రుకలను చాలా తేలిగ్గా చూస్తాం ..ఆ కురులే రూలక్షలలో ప్రతి ఏటా సిరులు కురిపిస్తున్నాయని తెలుసుకుంటే ఔరా అనకుండా ఉండలేం. మన కురులకు విదేశాల్లో అంత డిమాండు ఉంది. కురుల పొడవు బట్టి కూడా ధర పెరుగుతూ ఉంటుంది. ఒక్క బాల బాలాజీ దేవస్థానంలోనే జుట్టు వేలం ద్వారా 2021- 22 ఏడాదిలో రూ.69,21,777 ఆదాయం వచ్చిందంటే దాని ప్రాముఖ్యం అర్థం చేసుకోవచ్చు.

బాలాజీ దర్శనానికి ఎంత ప్రాధాన్యత ఉందో ఇక్కడ తలనీలాలు సమర్పించడానికి అంతే ప్రాముఖ్యత ఉంది. పుట్టు వెంట్రుకలు సమర్పించడం అనే సంప్రదాయం ఈ ఆలయం నుంచే ప్రారంభమైంది. ఆలయ స్థాపన నుంచి తలనీలాలు అర్పించే ఆచారం ఇక్కడ కొనసాగుతూ వస్తోంది. ప్రతి పది మంది భక్తుల్లో నలుగురు ఇక్కడ తలనీలాలు సమర్పించుకుంటున్నారు.

తలనీలాల సమర్పణ ఎందుకు?

తలనీలాలను సమర్పించడం అంటే తనలోని అహాన్ని తొలగించుకోవడం. తలపై భాగం శని స్థానం, నీలం శని వర్ణం, తల వెంట్రుకలు అహానికి ప్రతీకలు. 'నేను, నాది' అనే రాజు గుణానికి సాంకేతాలు. అలాంటి శిరోజాలను స్వామివారికి సమర్పించడం వల్ల శని దోష నివారణ జరుగుతుందని పురాణాలు వెల్లడిస్తున్నాయి.

కురుల సిరులిలా...



తలనీలాలు అర్పిస్తున్న భక్తులు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి ఆలయానికి 2017-18లో తలనీలాలు ద్వారా రూ.48 లక్షలు, 2018 -19లో రూ.32 లక్షలు, 2019-20లో రూ.38,82,500, 2020-21లో రూ.26,32,500, 2021-22లో రూ.68,22,777 ఆదాయం సమకూరింది.

అంతర్జాతీయ విపణిలో వాణిజ్యం

ఫ్యాషన్ ప్రపంచంలో వెంట్రుకలని విగ్గుల తయారీలో డిజైన్లు కాస్మోటెక్స్‌గా వినియోగిస్తారు. ఫ్యాషన్‌కు పేరెన్నిక్ గన్న దేశాలైన ఇటలీ, ఫ్రాన్స్‌లతో పాటు నైజీరియా కూడా వెంట్రుకలు కొనుగోలు చేసే దేశాల్లో ముందు వరుసలో ఉన్నాయి. ప్రధానంగా వెంట్రుకలు వ్యవసాయం మందుల తయారీ, నిర్మాణరంగం, పర్యావరణ పరిరక్షణ రంగాల్లోనూ ఉపయోగిస్తారు. అంతర్జాతీయ స్థాయిలో వెంట్రుకలకు డిమాండ్ ఉండడంతో వివిధ దేశాల మధ్య వాణిజ్య వ్యవహారాలు పెరిగాయి. ఇతర దేశాలతో పోలిస్తే ఈ ప్రాంత వాసుల శిరోజాలు అందంగా, ఆరోగ్యం నాణ్యమైనవిగా ఉంటాయి. ఈ ప్రాంతాల వరకూ జుట్టును బాగా పెంచడంతో పాటు జాగ్రత్తగా పరిరక్షిస్తుంటారు. నిత్యం కొబ్బరి నూనెతో పాటు వారానికి రెండుసార్లు కుంకుడురసంతో శుభ్రం చేస్తూ ఉండడంతో మన జుట్టుకు బాగా డిమాండు ఉంది.


అభివృద్ధి పథంలో బాలబాలాజీ ఆలయం



అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ దేవస్థానం దిన దినాభివృద్ధి చెందుతుందని ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్యనారాయణ (సత్తిబాబు) అన్నారు. మొల్లేటి రామస్వామి సంకల్పంతో ఈ ఆలయం రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. పలు ఆలయాలు ఉండటంతో అప్పనపల్లికీ ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందన్నారు.

- చిట్టాల సత్యనారాయణ (సత్తిబాబు) ధర్మకర్త

భక్తులకు మెరుగైన సేవలు



బాలబాలాజీ స్వామి ఆలయానికి రోజురోజుకూ భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాం. క్షేత్రస్థాయిలో పర్యటించి భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం.

- కొమ్ములు సూర్యనారాయణ(సూరిబాబు), ధర్మకర్త

స్వచ్ఛ క్షేత్రంగా బాలబాలాజీ ఆలయం



భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీర్చేందుకు పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు ఎప్పటికీ ప్లాస్టిక్ ను నిషేధించి ప్లాస్టిక్ గ్రహీత ఆలయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నాం.

- గూటం శ్రీనివాసరావు, ధర్మకర్త

బాలబాలాజీ సేవల్లో రాఘవేంద్ర స్వామి వ్యాపార సంస్థలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి సేవల్లో నిత్యం తరిస్తున్నాయి తాటిపాకకు చెందిన శ్రీరాఘవేంద్రస్వామి వ్యాపార సంస్థలు. సంస్థ అధినేతలు లక్కింశెట్టి వివిఎన్ఎస్ సోమేశ్వరరావు, రామవెంకటలక్ష్మి దంపతులు, వివిఎన్ఎస్.సుబ్బారావు, శివజ్యోతి దంపతులు ఈ సేవల్లో పాలుపంచుకుంటున్నారు. రూ.2.50 లక్షలు వెచ్చించి పంచ లోహ విగ్రహాలు, పూజా సామగ్రిని ఆలయానికి సమకూర్చారు. ప్రతి ఏటా కార్తీక శుద్ధ ఏకాదశి రోజున లక్ష తులసి పూజకు తులసి ప్రతులను సమకూరుస్తున్నారు. ముక్కోటి ఏకాదశి రోజున లక్ష చామంతి పూజకు చామంతి పూలు సమకూర్చడమే కాకుండా పాత మరియు నూతన ఆలయాలలో పుష్పాలంకరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.



వైనతేయ తీరం చెంతన ఆలయం, స్నానఘట్టం

ప్రకృతి ఒడిలో బాలబాలాజీ దేవస్థానం



నూతన ఆలయం



అర్పణఫలి టు అప్పనపల్లి

ప్రజాశక్తి - మామిడికుదురు

దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో అప్పనపల్లి క్షేత్రం పురాతనమైందని. ఈ ప్రాంత ప్రాముఖ్యతపై పలు గాథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. శ్రీ కశ్యప ప్రజాపతికి కద్రువ, వినత అని ఇద్దరు భార్యలు ఉండేవారు. కద్రువ పిల్లలు నాగులు, వినత కుమారుడు వైనతేయుడు. కొన్ని కారణాల వల్ల వైనతేయుడు నాగులను రోజుకొకటి తినేవాడు. శంకచూడుడనే నాగును



కాపాడటానికి జీమూత వాహనుడనే విద్యాధర చక్రవర్తి బలయ్యాడు. జీవనాత వాహనుని దేహార్పణ ఫలించిన ప్రాంతము కనుక 'అర్పణఫలి' అని ఈ ప్రాంతానికి పేరొచ్చింది. కాలక్రమేణా అది అప్పనపల్లిగా మారినట్లు పూర్వికులు చెబుతుంటారు.

వెంకటేశ్వరస్వామి బాల్యరూపాన్ని, బాలక్రీడలను చూసి తరించాలని వకుళమాత వరం కోరింది. వెంకటేశ్వరస్వామి సంకల్ప బలంతో అప్పనపల్లిలో మొల్లేటి మునియ్య, మంగమ్మల పుత్రుడైన రామస్వామి జన్మించారు. చిన్నతనం నుంచి నిరంతర భక్తి తత్పరుడైన రామస్వామి కొబ్బరికాయ వ్యాపారంలో వచ్చిన లాభంలో కొంత వాటా తిరుపతిలోని వెంకటేశ్వరస్వామికి ఏటా సమర్పించేవారు. ఒకసారి స్వామి పాదాల వద్ద ఆ ముడుపు ఉంచేందుకు ప్రయత్నించగా గర్భాలయంలో ఉన్నవారు అందుకు అంగీకరించలేదు. విషణ్ణుడై నిద్రించిన రామస్వామి కలలో బాల్య రూపంలో శ్రీనివాసుడు కన్పించి తానే అప్పనపల్లి వస్తానన్నాడు. కొంత కాలానికి రామస్వామి కొబ్బరి కొట్లో ఒక కొబ్బరికాయలో శ్రీనివాసుని నామాలు చూశారు. అలా వెలసిన స్వామి వారికి బాల బాలాజీగా నామకరణం చేసి అప్పనపల్లిలో తన కొబ్బరి కొట్లో ప్రతిష్టింపజేశారు. నిత్యపూజలు చేసేవారు. అదే ఇప్పటి పాత దేవాలయముగా ప్రసిద్ధి చెందింది. తరువాత కొంత కాలానికి శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామివారి ద్వారా ప్రతిష్టాపన జరిగిన దేవాలయము నూతన దేవాలయంగా వర్ధిల్లుతుంది.

భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి



గెడ్డం మంగాలక్ష్మివెంకటేశ్వరరావు, సర్పంచ్, అప్పనపల్లి

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి కళ్యాణోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని గెడ్లం మంగాలక్ష్మి వెంకటేశ్వరావు అన్నారు. బాలబాలాజీ ఆలయంతో పాటూ గ్రామంలోని శ్రీ కనకమహాలక్ష్మి, కాశీ అన్నపూర్ణేశ్వరి స్వామి వారి ఆలయాలను సైతం ఆధునికీకరించడంతో భక్తుల సంఖ్య మరింతగా పెరిగి అప్పనపల్లి ఆధ్యాత్మిక కేంద్రంగా విరజిల్లుతుందన్నారు. దీంతో భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణ కల్పించేందుకు గ్రామమంతా సమైక్యంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టామన్నారు. బ్లీచింగ్ చల్లించి స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు సమాయత్తమైనామన్నారు.

అప్పనపల్లికి పురాణ ప్రాశస్త్యం



పి.శివనాగసత్యనారాయణ(చిన్న), ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్

అప్పనపల్లికి ఎంతో పురాణ ప్రాశస్త్యం ఉందని ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ పి.శివనాగసత్యనారాయణ(చిన్న) తెలిపారు. ఉత్తర వాహినిగా ప్రవహించే నదీతీరాన ఈ క్షేత్రం వెలసిందన్నారు. శంక సూడుడనే నాగును కాపాడడానికి జీమూత వాహనుడనే విద్యాధర చక్రవర్తి బలి అయ్యాడని, ఆయన దేహార్పణ పలించిన ప్రాంతం కావడంతో 'అర్పణఫలి'గా నేడు అప్పనపల్లిగా పేరు వచ్చిందన్నారు. వెంకటేశ్వర స్వామి బాల్య రూపం చూసి తరించాలని వకుళ మాత కోరిన వర ప్రభావమే స్వామి బాల బాలాజీ గా అవతరించారన్నారు. వైనతేయ నదిని పవిత్రం చేయమని గరుత్మంతుడు స్వామిని కోరారు. వారి వరాల ఫలితమే వెలసిన బాల బాలాజీని అశేష భక్త వాహిని సేవించి అనేక ఉత్కృష్ట ఫలితాలు పొందుతున్నారన్నారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా అప్పనపల్లి



బొరుసు పార్వతీదుర్గాభవానిపల్లంరాజు, ఆలయ ధర్మకర్త

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీస్వామి వారి ఆలయం ఆధ్యాత్మికంగా దినదినాభివృద్ధి చెందుతుందని ధర్మకర్త బొరుసు పార్వతీదుర్గాభవానిపల్లంరాజు అన్నారు. ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న వైనతేయ నదీ తీరాన వెలసిన దివ్య క్షేత్రంలో స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుంచి యాత్రికులు విచ్చేస్తున్నారని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు ఉచిత భోజన సదుపాయంతో పాటు వసతి సదుపాయం కూడా ఆలయంలో ఉందన్నారు. సమీపంలోని అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి, అయినవిల్లి వినాయక స్వామి, గుర్తింపు పొందిన దివ్య క్షేత్రం ఉండడంతో ఈ ప్రాంతం ఆధ్యాత్మిక శోభ సంతరించుకొందన్నారు.

నిరంతర భక్తి తత్పరుడు రామస్వామి




బొక్క పెద్దిరాజు, శ్రీబాలబాలాజీ గ్రామ శెట్టిబలిజ సంఘం, అప్పనపల్లి

మెల్లేటి రామస్వామి నిరంతర భక్తి తత్పరుడు. తిరుమల వెంకటేశ్వరస్వామి బాల్య రూపాన్ని, బాల్య క్రీడలను చూసి తరించాలని వకుళ మాత వరం కోరగా స్వామి సంకల్ప బలంతో అప్పనపల్లిలో మొల్లేటి రామస్వామి జన్మించారు. నిరంతరం భక్తి తత్పరుడైన ఆయన కొబ్బరి వ్యాపారం చేసేవారు. లాభాల్లో వాటా స్వామికి ఏటా సమర్పించేవారు. ఒకసారి గర్భాలయంలో స్వామి వారి పాదాల చెంత ముడుపులు ఉంచమంటే వారు అంగీకరించలేదు. విశ్వనుడై నిద్రించిన రామస్వామి కలలో శ్రీనివాసుడు కనిపించి బాల్యరూపంలో అప్పనపల్లి వస్తానన్నాడు. అలా స్వామి కొబ్బరికొట్టులో బాల బాలాజీ వెలిశారు. అదే ఇప్పటి పాత దేవాలయం. ఈ నేపథ్యంలో భక్తి తత్పరుడైన రామస్వామి ఆదిలక్ష్మి దంపతుల విగ్రహాలకు స్వామివారి కల్యాణం రోజున గజమాలతో ప్రతి ఏటా అలంకరిస్తున్నాం.

భక్తులకు మెరుగైన వసతుల కల్పన

ప్రజాశక్తితో ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ



ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతూ వస్తుందని ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ తెలిపారు. ఈనెల 30 నుంచి జూన్ 3 వరకు జరిగే తిరు కల్యాణ మహోత్సవాలు తిలకించేందుకు విచ్చేసే భక్తులకు సకల ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులకు మౌలిక సదుపాయాలైన తాగునీరు, ఉచిత భోజనం, వసతి సదుపాయాలు, అవసరమైన చోట్ల అదనపు మరుగుదొడ్ల ఏర్పాటుపై దృష్టి సారించామన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రాలైన అయినవిల్లి వయా అప్పనపల్లి మీదుగా అంతర్వేది క్షేత్రాలు దర్శనానికి భక్తుల సౌకర్యార్థం బస్సు సర్వీసు నడిపేందుకు రోడ్డు రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఉమ్మడి జిల్లాల నుంచి బాలబాలాజీస్వామి దర్శనం కోసం శని ఆదివారాల్లో అధిక సంఖ్యలో భక్తులు వస్తే ఆయా డిపోల నుంచి ప్రత్యేక సర్వీసులు అప్పనపల్లి నడుస్తాయని తెలిపారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న చైర్మన్ రామకృష్ణ


కొబ్బరి తోటల నడుమ కొలువైన బాలబాలాజీస్వామి





శ్రీ బాలబాలాజీకి భక్తజన హారతి

ప్రజాశక్తి - మామిడికుదురు

కోనసీమలో అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి ఆలయం బాల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక క్షేత్రం. కొబ్బరి కొట్టులో కొలువైన శ్రీ బాలబాలాజీస్వామిని గుండెల్లో పెట్టుకుని పూజించే క్షేత్రం ఇది. అందుకే అప్పనపల్లి ఉభయగోదావరి జిల్లాల వాసుల హృదయ సీమగా బాసిల్లుతోంది. వైనతేయ కెరటాల సవ్వడుల మధ్య పరిమళించే ఆధ్యాత్మిక పారవశ్యాన్ని ఆస్వాదిస్తూ.. దేవదేవుడిని పూజించడం ఇక్కడ అనిర్వచనీయమైన ఆనందాన్ని ఇస్తుంది. అలాంటి భక్తజనానికి ఈ దేవదేవుడు తిరు కళ్యాణ మహోత్సవాలకు సిద్ధమవుతున్నాడు. ఐదు రోజుల పాటు వైభోగంగా జరిగే ఉత్సవాలను భక్తులు కనులారా తిలకించి, మనసారా పులకించే శుభ తరుణమిది.

30 నుంచి స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవాలు

శ్రీ బాలబాలాజీ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 30 నుంచి 13 వరకు నిర్వహించనున్నారు. శ్రీదేవి భూదేవిలతో జరిగే శ్రీవారి తిరు కళ్యాణాన్ని వీక్షించేందుకు వేలాది మంది భక్తులు విచ్చేయనున్నారు. కళ్యాణ క్రతువలో భక్త దంపతులు పాల్గొనేందుకు వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. వారికి స్వామి వారి ప్రతిమతో పాటు శేష వస్త్రాలు అందజేస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం, వాడపల్లి వెంకటేశ్వర స్వామి, అమలాపురం వెంకటేశ్వర స్వామి వారి ఆలయాల నుంచి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. స్వామివారి తలంబ్రాలుగా మంచి ముత్యాలు, పగడాలను రావులపాలేనికి చెందిన శ్రీమన్యం మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ అధినేత సుబ్రహ్మణ్యేశ్వరరావు వారి కుమారుడు ప్రదీప్ అందిస్తారు. ఉత్సవాలు తిలకించేందుకు విచ్చేసి భక్తులకు అన్నదాన సత్రంలో భోజనాలు సమకూర్చేందుకు ఏర్పాట్లు చేశారు.


రామస్వామి దంపతుల ప్రతిమలు

అణువణువూ ఆధ్యాత్మికమే...

శ్రీ బాల బాలాజీ స్వామి వారి ఆలయ సమీపంలో శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి కనకమహాలక్ష్మి అమ్మవార్ల ఆలయాలు ఉన్నాయి. ఇక్కడకు 12 కిలోమీటర్ల దూరంలో కడలి కపోతేశ్వరస్వామి ఆలయం, 40 కిలోమీటర్ల దూరంలో అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం, 20 కిలోమీటర్ల దూరంలో అయినవిల్లి స్వయం భూ శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దివ్య ఆలయాలు దర్శనమిస్తాయి.

ఆలయానికి రోడ్డు మార్గమిలా...

రైలులో వచ్చే భక్తులు పాలకొల్లులో దిగితే అక్కడ బస్టాండు నిత్యం ఆర్‌టిసి సర్వీసులు అందుబాటులో ఉంటాయి. రాజమహేంద్రవరం నుంచి రాజోలుకు ఆర్‌టిసి బస్సులో వచ్చి తాటిపాక కూడలిలో దిగి అప్పనపల్లి చేరుకోవచ్చు. కాకినాడ - రాజోలు ఆర్‌టిసి సర్వీసులో ప్రయాణించే వారు పాశర్లపూడి కొండాలమ్మ చింత సెంటర్‌లో దిగి ఆటోలు ద్వారా నేరుగా అప్పనపల్లి బాలబాలాజీ దేవస్థానానికి చేరుకోవచ్చు.



